క్లుప్తంగా

ముగిసిన ఫీవర్ సర్వే

మండవల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి, ఏఎన్‌ఎంలు, పీహెచ్‌సీ సిబ్బంది నిర్వహించిన ఫీవర్ సర్వే మంగళవారంతో ముగిసిందని పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.అనీల పేర్కొన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేశారన్నారు. మండలంలో 17 వేలు గృహాలు ఉండగా 86 శాతం సర్వే పూర్తి చేశామని చెప్పారు. దగ్గు, జ్వరం, జలుబుతో బాధపడేవారు పీహెచ్‌సీలో చికిత్స పొందాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో శిలువమార్గం



గుడివాడటౌన్: క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన ఉపవాస దీక్షల్లో భాగంగా మంగళవారం శిలువమార్గం యాత్రలు నిర్వహించారు. రూరల్ మండలం తట్టివర్రు గ్రామంలో ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో ఈ ధ్యాన మార్గం జరిగింది. ఈ సందర్భంగా విచారణ గురువు మైఖేల్ మాట్లాడుతూ.. గుడ్‌ఫ్రైడేకు ముందు 40 రోజులు క్రైస్తవులు ఉపవాస దినాలు ఆచరిస్తారన్నారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో శిలువమార్గ ధ్యానం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ గురువు రవికాంత్, ఉపదేశకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

అల్లినగరంలో పొలంబడి



మండవల్లి: మండలంలోని అల్లినగరంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటీ పృథ్వీరాజ్, డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ పూర్తయిన సందర్భంగా రైతులు 30 రకాల విత్తనాలతో పచ్చిరొట్ట పంటను వేసుకుంటే భూసారం పెరుగుతుందన్నారు. ఎండ వేడి నుంచి భూమిలోని సూక్ష్మజీవులను రక్షించుకోవచ్చని చెప్పారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎంసీఆర్పీ నారాయణ, పీఆర్పీ శ్రీనివాస్, సీర్పీ నాగవిజయ, ఐసీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

ఆర్బీకేల వద్ద ఈ - క్రాప్ నమోదు వివరాలు

పామర్రు: మండల పరిధిలోని 17 ఆర్బీకేల వద్ద ఆయా గ్రామాల పరిధిలో ఈనెల 4వ తేదీ వరకు నమోదు చేసిన ఈ క్రాప్ వివరాలను ప్రదర్శించామని మండల వ్యవసాయశాఖ అధికారి నాగరాణి మంగళవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం 20,161 ఎకరాల్లో పంట నమోదు చేశామన్నారు. ఈనెల 17వ తేదీ వరకు ఈ జాబితాలను ఆర్బీకేల వద్ద ప్రదర్శిస్తామన్నారు. ఆయా గ్రామాల్లోని రైతులు పంట నమోదు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. పంట నమోదులో ఏమైనా మార్పులు ఉంటే వెంటనే రైతు భరోసా కేంద్రాల్లోని వీఏఏకి తెలియజేసి సరి చేయించుకోవాలని కోరారు.

ప్రజలను నిరాశపర్చిన పవన్ కళ్యాణ్

పామర్రు: పట్టణ ప్రజలను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మంగళవారం నిరాశపర్చారు. మచిలీపట్నంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు పామర్రు మీదుగా పవన్ వెళ్తారని మండలంలో మైకులతో హోరెత్తించారు. చివరికి పామర్రులో ఆగకుండా వారాహిలో కాకుండా కారులో వెళ్లి పోయారు. దీనితో పామర్రు ప్రజలు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. పవన్ పామర్రుకి సాయంత్రం 5గంటలకే వస్తారని ఊరూరా ప్రచారం చేయడంతో పవన్‌ను చూసేందుకు పామర్రు బైపాస్‌రోడ్డు వద్దకు భారీగా ప్రజలు చేరుకున్నారు. సుమారు 4 గంటల పాటు ప్రజలు పవన్ కోసం నిరీక్షించారు. చివరికి పవన్ కళ్యాణ్ వారాహిలో కాకుండా కారులో మచిలీపట్నం వెళ్లి పోయారు. తీవ్ర నిరుత్సాహానికి గురైన ప్రజలు ఇంటి దారిపట్టారు.

ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ఈ నెల 29 వరకు పరీక్షలు
- ఒక్క నిమిషం ఆలస్యమైనా ప్రవేశానికి అనుమతి లేదు

కైకలూరు: ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఇప్పటికే పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక సౌకర్యాలను అధికారులు సమకూర్చారు. ఈ నెల 15 నుంచి 29వ తేదీ వరకు ఫస్టియర్, సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు రోజు విడిచి రోజు క్రమంలో నిర్వహించనున్నారు. విద్యార్థులకు దూరభారం లేకుండా దగ్గర సెంటర్లను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యం అయిన లోపలికి అనుమతించేది లేదని పరీక్షల పర్యవేక్షణ అధికారులు చెబుతున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ విధిస్తున్నామని పోలీసులు చెప్పారు.

కైకలూరు నియోజకవర్గంలో కైకలూరు, కలిదిండి, కోరుకొల్లు, ముదినేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కైకలూరులో దత్తాత్రేయ కో–ఆపరేటివ్ జూనియర్ కాలేజీలను ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశారు. కైకలూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ, దత్తాత్రేయ కో–ఆపరేటీవ్ ఈ రెండు కాలేజీల్లో విజ్ఞాన్, కార్నర్ స్టోన్ కాలేజీలతో పాటు మండవల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, వికాస్ కాలేజీలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కలిదిండి, కోరుకొల్లులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను సెంటర్లగా నిర్ణయించారు. కలిదిండిలో సుగుణ కాలేజీ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పరీక్ష రాయనున్నారు. ముదినేపల్లి మండలంలో ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెంటర్‌లో వీఆర్ కాలేజీ, వికాస్ కాలేజీ విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.



కైకలూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెంటర్

పరీక్షలకు 1,576 మంది విద్యార్థులు

నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలు 12 ఉన్నాయి. వీటిలో ఫస్టియర్ విద్యార్థులు 780 మంది, సెకండియర్ విద్యార్థులు 796 మంది వెరసి 1,576 మంది ఈ ఏడాది పరీక్షలు రాయనున్నారు. మొత్తం 5 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. కైకలూరు కార్నర్ స్టోన్ కాలేజీలో మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ (ఎంఎల్‌టీ), మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఎంపీహెచ్‌డబ్ల్యూ)కు చెందిన మొదటి, ద్వితీయ ఏడాదికి చెందిన 138 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లా హైపవర్ కమిటీ నిర్వహణలో చీఫ్ సూపరింటిండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు పరీక్షల తీరును పరిశీలించనున్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు రానున్నారు. కేంద్రాల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేశారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నాం. సమీపంలో ఎవరూ జిరాక్స్ మిషన్ల దుకాణాలను తెరవ కూడదు. పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లు నిషేధం. మాస్ కాపీయింగ్‌కు పాల్పడవద్దు. సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.

– ఎంవీఎస్.నాగరాజు, పట్టణ సీఐ, కైకలూరు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఆదాం

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలం జనార్దనపురం నుంచి కుదరవల్లి వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టామని ఎంపీపీ పెయ్యల ఆదాం అన్నారు. రహదారి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రూ.35 లక్షలతో ఈ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే నందివాడ నుంచి కుదరవల్లి వరకు రహదారి నిర్మాణం పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రస్తుతం ఇబ్బందికరంగా ఉన్న జనార్దనపురం నుంచి నందివాడ హైస్కూల్ వరకు రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. దీంతో స్థానిక ప్రజలకు రహదారి సమస్య పరిష్కారమైందని చెప్పారు. సాధ్యమైనంత త్వరలో మండలంలోని మిగిలిన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవాడ నిర్మలకుమారి, గ్రామ సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, ఆర్‌అండ్‌బీ ఏఈ మహిరెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షుడు కొండపల్లి కుమార్‌రెడ్డి, నాయకులు నరెళ్ల నాగేశ్వరరావు, గోవాడ అశోక్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 14న బీఎస్‌పీ జాతీయ అవార్డుల ప్రదానం



తోట్లవల్లూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న శౌంరి నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్

తోట్లవల్లూరు: బహుజన సాహిత్య అకాడమీ చేస్తున్న సేవలు అభినందనీయమని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు శౌంరి నాగరాజు అన్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన ఏప్రిల్ 14న ఉయ్యూరులో నిర్వహించే బీఎస్‌పీ నేషనల్ అవార్డ్స్–2023కి సంబంధించిన పోస్టర్‌ను మండల కేంద్రమైన తోట్లవల్లూరులో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 124వ జయంతి రోజున ప్రపంచ జ్ఞానదినోత్సవం సందర్భంగా ఉయ్యూరు బైపాస్ రోడ్డులోని గ్రీన్‌ల్యాండ్ రిసార్ట్స్ ఆవరణలో వివిధ రంగాలలో ఉత్తమసేవలు అందించిన వారికి అవార్డులు అందిస్తున్నామని నాగరాజు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ హక్కుల నేత ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారన్నారు. బహుజనుల కళా, సాహిత్య వికాసానికి వారధిగా పనిచేస్తున్న బీఎస్‌పీ అవార్డుల పంపిణీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాస్‌గౌడ్, బీసీ సేన రాష్ట్ర మైనారిటీ వింగ్ అధ్యక్షుడు ఆసిఫ్‌బాషా, బీసీ సంక్షేమ సేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవరాజుగట్టు శివ, బీసీ నాయకులు గౌరిపర్తి సూర్యనారాయణ, కె. సురేష్, కాటూరి గౌతమి, కొల్లా దుర్గాభవాని పాల్గొన్నారు.

ఈ-క్రాప్‌లో తప్పులను సరిచేసుకోవాలి

కైకలూరు(కలిదిండి): ఈ - క్రాప్‌లో వివరాలను నమోదు చేసుకున్న రైతులు ఏమైన తప్పులు, మార్పులు, చేర్పులు ఉంటే సరిచేసుకోవాలని కలిదిండి మండల వ్యవసాయాధికారి విద్యాసాగర్ చెప్పారు. కోరుకొల్లు ఆర్బీకే వద్ద గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో మినుము 1269.2 ఎకరాల్లో, వేరుశనగ 5.1, ఉలవలు 27.1, వరి 24.58 ఎకరాల విస్తీర్ణంలో సాగవుతోందన్నారు. రైతులు అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా అందించాలని కోరారు. గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఉలిసి అప్పరావు, వ్యవసాయ సహాయకులు మధుబాబు, స్టీఫన్ పాల్గొన్నారు. కైకలూరు మండలం తామరకొల్లు ఆర్బీకే వద్ద గ్రామసభను నిర్వహించారు.

చింతపాడులో ప్రత్యేక ప్రార్థనలు



మండవల్లి: ప్రేమ, దయ, త్యాగం దేవుని కృపకు ప్రతీకలని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. చింతపాడులో సోమవారం రాత్రి హోసన్నా క్రైస్తవ ఉజ్జీవ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫాదర్ కృపానందం ఆధ్వర్యంలో దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ ఎంపీపీ ముంగర గోపాలకృష్ణ, వైఎస్సార్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు గరికిముక్కు జాన్‌విక్టర్, సర్పంచ్ గండికోట ఏసుబాబు, దైవజనులు, విశ్వాసులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి

ముదినేపల్లిరూరల్: జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య లబ్ధిదారులను ఆదేశించారు. మండలంలోని గురజ జగనన్న కాలనీలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతీ పేదవాడికి సొంతిల్లు ఉండాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి స్థలాలు, ఇళ్లు మంజూరు చేశారన్నారు. గృహ నిర్మాణాలకు అవసరమైన మెటీరీయల్స్‌ను సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం

ఎలకుర్రు(పామర్రు): వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలిసి పని చేయాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధి ఎలకుర్రు, నిమ్మకూరు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ నెల 26వ తేదీ వరకు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ఇంటింటికీ విస్తరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పామర్రు మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, రత్నకుమారి, నాగరాజు ఉన్నారు.

రైతు కుటుంబానికి రోటరీ క్లబ్ సాయం

తోట్లవల్లూరు: ప్రమాదవశాత్తు ఎద్దును కోల్పోయిన రైతు కుటుంబానికి ఉయ్యూరు రోటరీక్లబ్ అండగా నిలిచింది. చాగంటిపాడు గ్రామానికి చెందిన రైతు మర్రెడ్డి శ్రీలక్ష్మి కుటుంబానికి చెందిన ఎద్దు ఇటీవల మృతి చెందింది. దీనికిగానూ రోటరీక్లబ్ తరఫున రూ.10 వేల ఆర్థిక సాయాన్ని రోటరీ అధ్యక్షుడు సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు, కేసీపీ జీఎం వీవీ పున్నారావు శ్రీలక్ష్మి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. కేసీపీ డీజీఎం సూర్యారావు, రోటరీ కార్యదర్శి సీహెచ్ నాగసుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

నిధుల గోల్‌మాల్‌పై మహిళల ధర్నా



ధర్నా చేస్తున్న మహిళలు

గుడివాడటౌన్(నందివాడ): తాము పొదుపు చేసుకున్న సొమ్ము అన్యాక్రాంతమైందని, తిరిగి చెల్లించాలని కోరుతూ నందివాడ మండలం జనార్దనపురం, నూతులపాడు తదితర గ్రామాలకు చెందిన మహిళలు మంగళవారం ధర్నా నిర్వహించారు. మండల కేంద్రమైన నందివాడ స్త్రీశక్తి భవనం ఎదురుగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ క్లస్టర్ కో–ఆర్డినేటర్‌గా పనిచేసిన మహిళ లక్షల రూపాయలు తమ పొదుపు సొమ్మును కాజేస్తే అధికారులు కేవలం ఆమెను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. తమ సొమ్మును తిరిగి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు మద్దతు ప్రకటించిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి మాట్లాడుతూ నందివాడ మండలంలో ఈ విధమైన చర్యలు సర్వసాధారణమయ్యాయన్నారు. పూర్తి స్థాయిలో ఎప్పటికప్పుడు లెక్కలు చూడాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో ఈ విధమైన మోసాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇందుకు బాధ్యులైన అందరిపై చర్యలు చేపట్టి తిరిగి సొమ్ము పొదుపు ఖాతాలో వేసేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. 19 గ్రామాల్లో మంగళవారం 1,250 మంది కూలీలు పనులకు హాజరవుతున్నట్లు ఎంపీడీఓ బీవై విష్ణుప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన ఈ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రకృతి కూడా సహకరించడంతో చెరువులు, పంటకాల్వల మరమ్మతులు చేపట్టామని ఆయన తెలిపారు.

నులి పురుగుల నివారణే లక్ష్యం



పామర్రు జెడ్పీ హైస్కూల్‌లో మాత్రలు వేస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్



పెదపారుపూడిలో మాత్రలు వేసిన డెప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయ భారతి



గుడివాడలో నులిపురుగు నివారణ మందులు వేస్తున్న కమిషనర్ మురళీకృష్ణ



దొడ్డిపట్ల స్కూల్‌లో మాత్రలు అందిస్తున్న ఎంపీపీ కృష్ణ



మండవల్లిలో మాత్రలు వేస్తున్న ఎంపీడీఓ మల్లీశ్వరి

పామర్రు: పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం జాతీయ నులి పురుగుల నివారణ మహోత్సవంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశామని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థులకు మంగళవారం నులిపురుగుల నివారణ మాత్రలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, అంగన్‌వాడీల్లో చిన్నారులు, వసతి గృహాల్లో విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలను తప్పని సరిగా అందించాలన్నారు. ఈ మాత్రలను భోజనం తర్వాత చప్పరించి నమిలి మింగించామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పి.రత్నకుమారి, ఐసీడీఎస్ సీడీపీఓ వి.భానుశ్రీ, హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.పద్మజ, పీహెచ్‌సీ వైద్యులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కురుమద్దాలిలో గ్రామంలో సర్పంచ్ జి.విజయ భారతి ఆధ్వర్యంలో గ్రామంలోని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు.

రక్తహీనత తగ్గుతుంది..

పెదపారుపూడి: నులి పురుగుల నివారణకు మాత్రలతో పిల్లల్లో రక్తహీనత తగ్గుతుందని డెప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయభారతి అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా విజయభారతి మాట్లాడుతూ.. చిన్నారులకు కడుపులో నులి పురుగులు ఉంటే ఎంత తిన్న ఎదుగుదల ఉండదన్నారు. నులి పురుగులు మాత్రలు వాడితే చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. 2,161 మందికి టాబ్లెట్స్‌ను వేశామని చెప్పారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీను పరిశీలించారు. పీహెచ్‌సీ వైద్యులు శారద, సాగిరిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డీ వార్మింగ్ మాత్రల పంపిణీ

తోట్లవల్లూరు: ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి పేర్కొన్నారు. భద్రిరాజుపాలెం ఎంపీయూపీ పాఠశాలలో డీ వార్మింగ్ మాత్రల పంపిణీని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న, సీహెచ్‌ఓ కోటేశ్వరమ్మ, ఎంపీహెచ్‌ఈఓ మాణిక్యం, ఎంపీహెచ్‌ఎస్ అనిల్‌కుమార్, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

5,125 మందికి మందుల పంపిణీ..

మొవ్వ: మండలంలో 5,125 మందికి మంగళవారం డీ వార్మింగ్ మందును పంపిణీ చేశారు. కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వైద్యాధికారి ఎం.వేదరాజ్ డీవార్మింగ్ మందుల పంపిణీ ప్రారంభించారు. పాఠశాల హెచ్‌ఎం ఏ.లక్ష్మీకుమారి, సీహెచ్‌ఓ శంకరరావు, ఆరోగ్య సిబ్బంది కె.రామాంజనేయులు, కె.దివ్య, శ్యామల పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

గుడివాడటౌన్: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆదేశించారు. స్థానిక గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అనారోగ్యంగా ఉంటే వారు విద్యపై దృష్టిపెట్టలేరన్నారు. నులిపురుగులు ఉన్న విద్యార్థులు రక్తహీనత కలిగి ఉంటారని తద్వారా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఎంఈఓ శేఖర్‌సింగ్, డెప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయభారతి, వైద్యులు డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ టిన్సన్, హైస్కూల్ హెచ్‌ఎం జానీ సాహెబ్, ఆర్గనైజర్ రామారావు, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులోని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్‌లో వైఎస్సార్ సీపీ యువజన విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ ముఖ్య అతిథిగా పాల్గొని మందులు పంపిణీ చేశారు. 3వ వార్డు సచివాలయ ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో మాత్రల పంపిణీ..

గుడ్లవల్లేరు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, సాయి విద్యా నికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యశస్విని, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఏర్పడకుండా ప్రభుత్వం నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు మంగళవారం నుంచి పంపిణీ చేస్తోందని ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.మల్లీశ్వరి పేర్కొన్నారు. మండవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ–1 సెంటర్‌లో ఎంపీడీఓ మాత్రలను వేశారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. శీతనపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో దొడ్డిపట్ల హైస్కూల్‌లో మాత్రలను ఎంపీపీ అందించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్‌లు ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఎంపీడీఓ రామలింగేశ్వరరావు, ఎంఈఓ డి.రామారావు, కైకలూరు ప్రాజెక్టు సీడీపీఓ ఆనంద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లేశ్వరి, ఉప సర్పంచ్ సురేష్, వైద్యులు హేమలత, అన్నపూర్ణ, సిబ్బంది మూర్తి, శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో డీవార్మింగ్ డే కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. గురజ, ముదినేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు దమయంతి, శ్రీలక్ష్మి వైద్య సిబ్బందితో పలు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వడాలి జెడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు బీఎస్ నాగేశ్వరరావు సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు, వైద్యాధికారి, సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు.

గ్రామపంచాయితీ కార్యాలయము, కైకలూరు

వేలం పాటల ప్రకటన

తేది. 10-03-2023

ఏలూరుజిల్లా, కైకలూరు మండలం, కైకలూరు గ్రామపంచాయితీ ఏరియాలో ఈ దిగువునదహరించిన వేలంపాటలు శ్రీ డివిజనల్ పంచాయితీ అధికారి ఏలూరు వారి (1) ఎ. పరి. నెం. 287/2023 ఎ2 (పం.), తేది. 06-03-2023 మరియు (2) రి.క.నెం. 286/2023 ఎ3 (పం.), తేది. 10-03-2023లకు లోబడి గ్రామపంచాయితీ వారి షరతుల ప్రకారం ది. 16-03-2023వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటల నుండి కైకలూరు గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో పంచాయితీ కార్యదర్శి వారి ఆధ్వర్యంలో బహిరంగవేలం పాటలు నిర్వహించబడును. కావున, ఆసక్తిగలవారు సదరు వేలంపాటల నందు పాల్గొనగలందులకు ఇందుమూలముగా తెలియపర్చడమైనది. ఇతర వివరముల కొరకు గ్రామ పంచాయితీ కార్యాలయ పనివేళల యందు సంప్రదించగలరు.

వేలంపాటల షెడ్యూలు

వ.సెం.	పాట వివరము	పాట పరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	మంగళవారం సంత ఆశీలు వేలంపాట	పాట కాయపర్చిన తేదీ నుండి 31-03-2024వ తేదీ వరకు	రూ. 50,000/-
2.	రోజువారి ఆశీలు వేలంపాట	పాట కాయపర్చిన తేదీ నుండి 31-03-2024వ తేదీ వరకు	రూ. 50,000/-
3.	చేప - మాంసం మార్కెట్ ఆశీలు వేలంపాట	పాట కాయపర్చిన తేదీ నుండి 31-03-2024వ తేదీ వరకు	రూ. 25,000/-
4.	చేపలు మరియు రొయ్యలు బాటుచేయుటకు ఆశీలు వేలంపాట	పాట కాయపర్చిన తేదీ నుండి 31-03-2024వ తేదీ వరకు	రూ. 25,000/-
5.	శ్రీ అబ్దుల్ మజీద్ మార్కెట్ రూములు (6) ఆరు	పాట కాయపర్చిన తేదీ నుండి 31-03-2026వ తేదీ వరకు	రూము ఒక్కింటికి రూ. 20,000/-

గమనిక : (1) వేలంపాటలో పాల్గొనువారు నిర్ణీత ధరావత్తు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. (2) పాటకాలమందు గ్రామపంచాయతీలోని కైవందిన రాజీయముల వలన గానీ, ప్రకృతి వైపరీత్యముల వలన గానీ మరి ఏ ఇతర కారణముల వలనగాని కలుగు నష్టములకు పాటదారే పూర్తి బాధ్యులు. (3) వేలంపాటలో పాల్గొనువారు గ్రామ పంచాయితీ వారికి ఏవిధమైన బకాయిలు ఉన్న యెడల వేలంపాటలో పాల్గొనుటకు అనర్హులు. (4) గ్రామ పంచాయితీ వారిచే నిర్ధారించిన రేట్ల ప్రకారం మాత్రమే ఆశీలు వసూలు చేయవలెను. అట్లుకాక ఎక్కువ మొత్తంలో వసూలు చేసిన యెడల మీ యొక్క వేలంపాట హక్కును రద్దు చేయబడును. (5) వేలంపాట పూర్తి అయిన వెంటనే హెచ్చుపాట మొత్తమును గ్రామపంచాయితీ వారికి చెల్లించి తగు రశీదు పొందవలయును. అట్లు చెల్లించని యెడల మీ యొక్క పాటను రద్దుపరచి తిరిగి వేలంపాట నిర్వహించబడును. అట్లు నిర్వహించిన వేలంపాట నందు గ్రామపంచాయితీకి నష్టం వచ్చిన యెడల సదరు మొత్తమును మొదటి పాటదారు నుండి వసూలు చేయబడును.

సం/- శ్రీమతి దానం మేరీ నవరత్నకుమారి, సర్పంచ్, గ్రామపంచాయితీ, కైకలూరు

సం/- కె. శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, కైకలూరు

Format C-1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no.536 of 2011 (Public Interest Foundations & ORS. Vs. Union of India & Anr.))

Name and address of Candidate: **JAYAMANGALA VENKATA RAMANA, S/o BRAHMAIAH, CHINNAKOTTADA, KAIKALURU MANDAL, ELURU DISTRICT. ANDHRAPRADESH-521340**

Name of Political Party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY.**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **Election To The Legislative Council Of Andhrapradesh (State) By The Members Of Legislative Assembly Of Andhrapradesh.**

*Name of Constituency: **Election To The Legislative Council Of Andhrapradesh(State) By The Members Of Legislative Assembly Of Andhrapradesh.**

I **JAYAMANGALA VENKATA RAMANA** (Name of Candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	-	FIR No. 41/2023	Under Investigation	U/s 505(2) r/w 34 IPC Voluntarily communicated false statement by posting in social media
2	-	FIR No. 506/2022	Under Investigation	U/s 341,188,143 r/w 149 IPC. Unlawful assembly across NH 165 causing inconvinience to the passangers and general public.
3	-	FIR No. 300/2022	Under Investigation	U/s 341,188 r/w 34 IPC. Causing obstruction to the vehicular traffic and inconvinience to the passangers.
4	Judicial First Class Magistrate, Kaikaluru	CC.No. 638/2018	Under Court trail	U/s 353,384,506 r/w 34 IPC. Assault or criminal force to deter public servant from discharge of his duty, extortion, criminal intimidation and common intention.

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
NIL	NIL	NIL	NIL

* In the case of election to Council of States or election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/ JAYAMANGALA VENKATA RAMANA